
అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 15 నవంబరు, 2026 | పేజీలు :08

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద
సంజీవని ఆశ్రమంలో ఘనంగా బాలల వారోత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/ నర్సంపేట : బాలలందరికీ సమాన అవకాశాలు కల్పించడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించనున్న బాలల వారోత్సవాలు నర్సంపేటలోని సంజీవని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. డాక్టర్ మోహన్ రావు వినోద దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంజీవని ఆశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, రక్షణ కల్పించడంతో పాటు వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. బాలల భవిష్యత్తుతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి సురక్షితమైన, సంతోషకరమైన బాల్యాన్ని అందించేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణి మాట్లాడుతూ బాలల అభివృద్ధి, సంక్షేమం, విద్యాభివృద్ధి, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ చిన్నారులతో సరదాగా గడిపారు. వారిలో ఉత్సాహాన్ని నింపేలా కోకో, కబడ్డీ, వ్యాసరచన, లెమన్ స్పూన్ తదితర పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కిరణ్, డాక్టర్ ప్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకురాలు, డిసిపిఒ బత్తిని కళ్యాణి, బాలల సంక్షేమ సమితి సభ్యులు షాహిదా బేగం, మధు, తహసీల్దార్ దేవేందర్, సిడిపిఒలు మధురిమ, జ్యోతి, షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష, సీహెచ్ఎల్ కేస్ వర్కర్ ఎన్. మౌనిక, డీసీపీయూ ఔట్రీచ్ వర్కర్ రాజుల సుమన్, సంజీవని ఆశ్రమం నిర్వాహకులు రమ, జ్యోతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అమలు
19 నుండి లబ్ధిదారుల ఖాతాలో పెన్షన్ నగదు జమ
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రజాపక్షం/టేకుమట్ల: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అమలు చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. మండల స్థాయి చేయూత నూతన పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని పిఆర్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎంఆర్ఎఫ్ 44 చెక్కులు, కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ 29 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం అర్హులైన 377 నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ నెల 19న నుండి కొత్తగా మంజూరైన పెన్షన్ల నగదు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తూ మరోవైపు మౌళిక సదుపాయాల కల్పనతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రోజుకు 18గంటలు శ్రమిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నానని ఇంకా అభివృద్ధి పనుల కోసం పనిచేస్తానని తెలిపారు. మండలంలో అనేక అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, ఎంపిడిఒ వసంత రామ్, తహసీల్దారు స్వరూప రాణి, మండల పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, మండలంలోని సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వైన్స్‌లో స్టాక్ లేదంటూ బెల్ట్ షాపులకు మద్యం సరఫరా



బచ్చన్నపేట మండలంలో యథేచ్ఛగా బెల్ట్ షాపుల దందా

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలో మద్యం అక్రమ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్స్ దుకాణాలలో మద్యం నిల్వలు లేవంటూ సాధారణ వినియోగదారులకు సమాధానం చెబుతున్న నిర్వాహకులు...అదే మద్యాన్ని గ్రామాలలోని బెల్ట్ షాపులకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని క్లీన్ ఫ్యూచర్ సొసైటీ సభ్యులు ఆరోపించారు. వైన్స్ దుకాణాలలో మద్యం దొరకకపోయినా బెల్ట్ షాపులలో మాత్రం అందుబాటులో ఉండడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని మూడు వైన్స్ దుకాణాలలో కృతిమ కొరత సృష్టించి డిమాండ్ ఉన్న మద్యం బ్రాండ్లను బెల్ట్ షాపులకు ఎంఆర్‌పి ధరకు అధనంగా రూ.10 వసూలు చేస్తున్నారని సొసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు. మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉన్న ఖరీదైన మద్యం బ్రాండ్లను సైతం సాధారణ వినియోగదారులకు అందుబాటులో లేకుండా చేసి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీంతో వినియోగదారులు తప్పనిసరి పరిస్థితులలో బెల్ట్ షాపులను ఆశ్రయించి ఎంఆర్‌పి కంటే అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైన్స్ నిర్వాహకులు, బెల్ట్ షాపుల నిర్వాహకుల మధ్య ఉన్న సంబంధాలపై ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. 200కు పైగా బెల్ట్ షాపులపై తనిఖీలు చేయాలన్నారు. బచన్నపేట మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 200కు పైగా బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని క్లీన్ ఫ్యూచర్ సొసైటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసి సామాన్య వినియోగదారులపై అదనపు ధరల భారం పడకుండా చర్యలు తీసుకోవాలని క్లీన్ ఫ్యూచర్ సొసైటీ ప్రతినిధులు ఎక్సైజ్ శాఖను కోరారు.

సర్వేలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండాలి: అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/తరిగొప్పుల: భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయి పనులను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్నాలోమ్ అదికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే అనేది అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శనివారం కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న తీరును స్వయంగా పర్యవేక్షించడంతో పాటు ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియ, సర్వే పురోగతికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, సర్వే బృందాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టిబాలుర వసతి గృహంలో బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పసరలోని ఎస్టిబాలుర వసతి గృహంలో సర్పంచ్ భూక్య సుమలత ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ వారితో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు బిస్కెట్లు చాక్లెట్లను పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. సతీష్ కుమార్ ఉపసర్పంచ్ సప్పిడి సంజన 12వ వార్డు సభ్యురాలు జిమ్మజ్యోతి హాస్టల్ వార్డెన్ చక్రవర్తి అంగన్ వాడీ టీచర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు .

జనగామ టౌన్: జనగామ పట్టణంలోని సంజయ్ నగర్‌లో ఉన్న అగాపే గుడ్ షెపర్డ్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలి పిఎం నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రాలు, ఆట పాటలు, నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ కెఎం జాన్, కరెస్పాండెంట్ జాయ మణి, విశిష్ట అతిథి కాల్విన్ కొల్లూరి, ఎజ్రా, వెస్టన్ కాలేజ్ ప్రిన్సిపల్ తాటి రాజు, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, శ్రీనివాస్, నందకిషోర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాల చేయూత

ప్రజాపక్షం/వాజేడు: జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా శనివారం వాజేడు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద సంఘ అధ్యక్షుడు ఎగ్గడి అంజయ్య ఏడురంగుల సహకార పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమంలోసహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయనిఅన్నారు. రైతులు సహకార సంఘం ద్వారా అందిస్తున్న వివిధ సేవలు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని సూచించారు. రైతులు అభివృద్ధి చెందడంతో పాటు సహకార సంఘం కూడా మరింత బలోపేతం కావడానికిప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ బోదెల స్వరూప, సంఘ ఉపాధ్యాక్షుడు వత్సాయి జగన్నాథరాజు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలో ఘనంగా మినర్వా గ్రాండ్ ప్రారంభం



ప్రజాపక్షం/హనుమకొండ : నగర ఆతిథ్య రంగంలో మరో ప్రతిష్ఠాత్మక హోటల్ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ ఆతిథ్య సంస్థ మినర్వా గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినర్వా గ్రాండ్ హోటల్ ప్రీలాంచ్ ప్రారంభోత్సవ వేడుక హనుమకొండలోని ఎంకెఆర్ సిటీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. అత్యాధునిక సౌకర్యాలు, విలాసవంతమైన వసతి, నాణ్యమైన ఆహార సేవలు, ప్రత్యేక వేడుక ల నిర్వహణకు అవసరమైన అన్ని వసతులతో రూపుదిద్దుకున్న ఈ హోటల్ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.మినర్వా గ్రాండ్ యజమానులు మల్లారెడ్డి ఆలుమల్ల, కుందూరు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డితో పాటు నగరానికి చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొని హోటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన హోటల్‌లో ఏర్పాటు చేసిన వసతి, రెస్టారెంట్లు, ఇతర సౌకర్యాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు మల్లారెడ్డి ఆలుమల్ల మాట్లాడుతూ.. హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో పెరుగుతున్న ఆతిథ్య సేవల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ ప్రమాణాలతో మినర్వా గ్రాండ్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అతిథులకు నాణ్యమైన ఆహారం, సౌకర్యవంతమైన వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం, మర్యాదపూర్వకమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా భోజనం చేయాలనుకునే వారి నుంచి వ్యాపార సమావేశాలు, వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునే వారి వరకు అందరికీ అనువైన వేదికగా మినర్వా గ్రాండ్ నిలుస్తుందని చెప్పారు. ఇప్పటికే మినర్వా, బ్లూ ఫాక్స్ బ్రాండ్లు సంపాదించుకున్న గుర్తింపును హనుమకొండకు విస్తరిస్తూ ఈ నూతన హోటల్‌ను ప్రారంభించడం స్థానిక ఆతిథ్య రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ హోటల్ అందుబాటులోకి రావడంతో హనుమకొండ, వరంగల్ ప్రాంత ప్రజలతో పాటు వివిధ అవసరాల కోసం నగరానికి వచ్చే సందర్శకులకు మరిన్ని నాణ్యమైన ఆతిథ్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలి

ప్రజాపక్షం, తొర్రూరు : పట్టణ కేంద్రంలో నిర్మించి ఉన్న 280 డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కెటాయించాలని బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొర్రూరు పట్టణంలో 280 ఇండ్లను మంజూరు చేసి నిర్మించడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఆ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయలేకపోయారని, ప్రస్తుతం ప్రభుత్వం ఎలాంటి రాజకీయ పక్ష పాతం లేకుండా, పార్టీలకతీతంగా నిజమైన నిరుపేదలను గుర్తించి 280 ఇండ్లను నిష్పక్షపాతంగా కెటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు న్యాయం జరగకపోతే ప్రజల పక్షాన ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ అధికారులు ఇప్పటి వరకు అర్హులైన డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారుల లిస్ట్‌ను బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. లబ్ధిదారుల్లో అర్హులైన వారిని డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయాలని లేనిచో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పేర్ల జంపన్న, తూర్పాటి రవి, అల్లం కవిత శ్యామ్, భూసాని జయమ్మ ఉప్పలయ్య, కిన్నెర కవిత సతీశ్, గుగులోతు పద్మ, నాయకులు ధరావత్ జైసింగ్‌నాయక్, రాయిశెట్టి వెంకన్న, చకిలేల మణిరాజ్, కోట వెంకటేశ్వర్లు, అంబర్‌ఖాన్, రాజబాబు, ఆశయ్య, మల్లేశ్, మాలిక్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి

పిల్లలకు స్నేహపూర్వక గ్రామాల నిర్మాణమే లక్ష్యం: జిల్లా సంక్షేమాధికారి ప్రేమలత



ప్రజాపక్షం/ములుగు: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నబోయినపల్లి శివపురం గ్రామాల్లో నిర్వహించిన బాలల గ్రామసభలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిల్లలకు స్నేహపూర్వక గ్రామాల నిర్మాణమే సభల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. బాలల విద్య, ఆరోగ్యం, పోషణ, సంరక్షణకు గ్రామస్థాయిలో సమిష్టి కృషి అవసరమన్నారు. బాలలకు వివక్ష, హింస, వేధింపులు లేని సురక్షిత వాతావరణం కల్పించాలని సూచించారు. శివపురం సర్పంచ్ జబ్బ సరోజన మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రొటెక్షన్ అధికారి ఎన్ హరికృష్ణ మాట్లాడుతూ చిన్నారుల సురక్షిత, అసురక్షిత స్పర్శపై అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం చిన్నబోయినపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల, గోగుపల్లి ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ప్రేమలత పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంజారా జాతి ఐక్యత, ఆత్మగౌరవం కోసం గోర్ సేనా సమావేశం



ప్రజాపక్షం/గూడూరు; బంజారా జాతి చరిత్ర సంస్కృతి సంప్రదాయాలు ఆత్మగౌరవం హక్కుల పరిరక్షణే లక్ష్యంగా గోర్ సేనా ఆధ్వర్యంలో నేడు గూడూరు మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు అరవింద్ హైస్కూల్‌లో జరిగే ఈ సమావేశానికి బంజారా సమాజానికి చెందిన యువత పెద్దలు వివిధ తండాలు గ్రామాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈసమావేశంలో బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత విధానం జాతి సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గోర్‌మాటి గుర్తింపు వంటి అంశాలపై చర్చించనున్నారు. అదేవిధంగా గోర్ సేన ఆవయాలు లక్ష్యాలు ఎస్టి లంబాడా సమాజానికి సంబంధించిన హక్కులు సామాజిక గుర్తింపు భవిష్యత్తు కార్యాచరణపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.ఈకార్యక్రమానికి రాష్ట్ర జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ హత్య నాయక్ మహేందర్ నాయక్ తదితర నాయకులు ముఖ్య అతిథిలుగా పాల్గోననున్నారు. బంజారా జాతి వారసత్వాన్ని భావితరాలకు అందించడంతో పాటు యువతలో జాతి చరిత్ర సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడం ఈ సమావేవ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొంటున్నారు. సమాజంపై వచ్చే వివక్షపూరిత వ్యాఖ్యలను ప్రశ్నిస్తూ జాతి ఆత్మగౌరవం ఐక్యత హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈసమావేశం ఎలాంటి రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని ఏ ఒక్క సంఘం ప్రయోజనాల కోసం లేదా నిధులు సేకరణ కోసం నిర్వహిస్తున్నది కాదని నిర్వాహకులు స్పష్టం చేశారు. బంజారా సమాజ ఐక్యత సంస్కృతి సంప్రదాయాలు జాతి గుర్తింపు హక్కుల పరిరక్షణే ప్రధాన అజెండాగా ఈసమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని ప్రతి తండా నుంచి యువత పెద్దలు సామాజిక ప్రతినిధులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు స్టేషన్‌ఘనపూర్, జఫర్‌గడ్ గ్రంథాలయాలకు నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ గ్రంథాలయానికి రావాల్సిన సెస్సు నిధులను మున్సిపాలిటీ నుంచి క్రమం తప్పకుండా జమ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఉమా యుగందర్, రజనీ క్రాంతి, పుర ప్రముఖులు, 12వ వార్డు కాలనీవాసులు సత్యనారాయణ, యాదగిరి, భరత్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు, సత్యనారాయణ, నాగేంద్రబాబు, ఎల్లేష్, శ్రీను, సమ్మయ్య, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28న టైలర్ల గర్జన

ప్రజాపక్షం/బచ్చన్నపేట: టైలర్ల ఐక్యత, హక్కుల సాధన, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిబ్రవరి 28న మండలంలోని కేసిరెడ్డిపల్లిలో నిర్వహించనున్న టైలర్స్ గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ టైలర్‌జెఏసిరాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి టైలర్లందరు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా కేసిరెడ్డిపల్లిలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టైలర్ నాయకుడు ఇరుగు పైడితో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి జనార్థన్, బాలనరసయ్య, సీనియర్ టైలర్లు సత్యనారాయణ, నర్సింగరావు, అబ్బయ్య, సుధాకర్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

ప్రజాపక్షం/లింగాలఘణపురం: నేటి బాలలే రేపటి పౌరులు అని సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సమావేశా నికి సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు హాజరయ్యారు. అంగన్ వాడి కేంద్రంలో పాఠశాలలో బాల బాలికల మౌలిక సదుపాయాలు, త్రాగు నీరు మరుగుదొడ్లు ఆట పరికరాలు మొదలకు వాటిని పరిగెనోకి తీసుకొని తొందరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. అంగన్ వాడి కేంద్రాలలో బాల బాలికలకు పుష్టికరమైన భోజనాన్ని అందించి నాణ్యమైన విద్య బోధించాలని అంగన్ వాడి టీచర్లకు ఆమె సూచించారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల శ్యామల అంగన్ వాడి టీచర్స్ ఇందిరా విజయలక్ష్మి, సబిత, ఏఎన్ఎం ఆశ వర్కర్లు వార్డు మెంబర్స్ కుంటి భీమయ్య, కారోబార్ సురేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ రవి శంకుస్థాపన

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయం వద్ద కమిటీ హాల్ నిర్మాణానికి మారేపల్లి మురళి ఆధ్వర్యంలో సర్పంచ్ చింత రవి శనివారం శంకుస్థాపన చేశారు. దాతలు ముందుకొచ్చి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్, ఆలయ కమిటీ అధ్యక్షులు మురళి, వార్డు సభ్యులు గిరి యాదవ్, హరీష్, అశోక్, గ్రామ ప్రజలు, ప్రముఖులు, భక్తులు, యువకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు



ప్రజాపక్షం/ఖానాపురం: మండలంలోని బుధరావుపేట గ్రామంలో అభివృద్ధి పనులకు సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని నర్సప్పకుంట సమీపంలో ఉన్న స్మశానవాటికలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ బైలాను అమలు చేయాలి

మార్కెట్లో రైతులను దోచుకోకుండా చర్యలు తీసుకోవాలి: ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ప్రజాపక్షం/ వరంగల్: రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పండించిన పంటలను మార్కెట్లో దోచుకోకుండా మార్కెట్ బైలాను యధాతధంగా అమలు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) ఆధ్వర్యంలో ఎనుమాముల మార్కెట్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడుకి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండో మార్కెట్ అయిన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సమస్యలతో సతమతమవుతున్నదని సగానికి పైగా ఉద్యోగాలు భర్తీ కాక ఉన్న ఉద్యోగులపై పని భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరోవైపు మార్కెట్ బైలాను యధాతధంగా అమలు చేయడంలో వైఫల్యం చెందారని, దాంతో ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి రైతుల సరుకులు తెచ్చిన గన్ని బ్యాగులకు సైతం పెంచడం లేదని, మార్కెట్లో నాలుగు వేబ్రిడ్జిలు ఉన్న పనిచేయకపోవడంతో రైతులకు తీరనీ నష్టం వాటిల్లుతుందని గ్రామాల్లో చిల్లర కాంటాలతో దళారులు రైతుల పంటలను కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారని, అయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలతో ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ ను నిర్మిస్తామని గొప్పలు చెప్పి అసంపూర్తిగా వదిలేయడం ఎంత వరకు సంబంధితమన్నారు. ఇప్పటికైనా మార్కెట్ బైలాకు, ఒప్పందాలకు అనుగుణంగా రైతులకు న్యాయం జరిగే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐకెఎఫ్ జిల్లా నాయకులు ఐతం నగేష్, సింగారపు దాను బాబు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి: ఎంపిఒ



ప్రజాపక్షం/రాయపర్తి: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) కూచన ప్రకాశ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ గారే సహేంద్ర భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన బాలల గ్రామసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా క్రీడలు, సామాజిక అంశాలపై కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో, పాఠశాల మౌళిక వసతుల కల్పనలో విద్యార్థుల ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకోవడానికే ఈ బాలల గ్రామసభలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తమ పాఠశాల అవసరాలు, పరిసరాల పరిశుభ్రత, తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు గ్రామసభ స్కిట్‌ను ప్రదర్శించారు. సర్పంచ్ పాత్రలో మల్యాల లక్ష్మీ ప్రియ, ఉప సర్పంచ్‌గా చిన్నాల రాజ్‌కుమార్, వార్డు సభ్యులుగా షాహిద్ పాషా, అశ్విని, అన్వేష్, ఆదర్శ్, కావ్య, నాజ్మిన్, తేజస్విని, లత, ఇర్ఫాన్, హర్షిత్, కార్యదర్శిగా శరత్ విద్యార్థులు తమ పాత్రల్లో ఒదిగిపోయి అద్భుతంగా నటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాకూబ్ నాయక్, ఏపిఎం యాదగిరి, ఉపాధ్యాయులు, ఎస్విబి శర్మ, ఉప్పలయ్య, రోజా రాణి, సంధ్య, రాధా, స్వప్న, శ్రీనివాస్, సురేందర్, నరసింహులు, దేవేందర్, విక్రమ్, వీరస్వామి, సంధ్యా, సిఆర్‌పి శోభ, పాల్గొన్నారు.

ఖానాపురంలో ఘనంగా బాలల గ్రామసభ

బాలల హక్కులు, విద్య, ఆరోగ్యంపై చర్చ..బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ



ప్రజాపక్షం/ఖానాపురం: జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖానాపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం బాలల గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు మహిళలు, యువకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల విద్య, పాఠశాలల్లో మౌళిక వసతులు, సెల్‌ఫోన్ వినియోగంపై నియంత్రణ, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడంపై అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనపై చర్చించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పిల్లల చదువు, ఆరోగ్యం కోసం పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గ్రామాన్ని బాలలకు అనుకూలంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకట ప్రసాద్‌రావు, ఇలపాంగు కొమురయ్య, గుండ్లపల్లి మంజుల, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ సేవలు అభినందనీయం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలోని బ్యాంక్ కాలనీలో శనివారం నిర్వహించిన ఇన్నర్ వీల్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్‌తో తనకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. గతంలో క్లబ్ అధ్యక్షురాలిగా పనిచేసినట్లు గుర్తు చేశారు. క్లబ్ అధ్యక్షురాలిఆ పనిచేసిన అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్‌గా, రాజ్యసభ సభ్యురాలిగా, రాష్ట్ర మహిళా ఆర్థిక సంస్థ చైర్‌పర్సన్‌గా, నగర మేయర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. ప్రస్తుతం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిలు సుమతి నాయుడు, డాక్టర్ కస్తూరి ప్రమీల, వ్యవస్థాపక సభ్యురాలు నేరెళ్ల శోభ, అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి రవళి, మాజీ అధ్యక్షులు సునీత, సుజాత, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

ప్రజాపక్షం/కొడకండ్ల: మండలంలోని మైదం చెరువు తండా గ్రామ పచాయతీలో సర్పంచ్ సోనియా నరేష్ నాయక్ అధ్యక్షతన బాలల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలకు తావు లేకుండా పర్యవేక్షిస్తామని, బాలల హక్కుల పరిరక్షణకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఉప సర్పంచ్ కాల్ రామ్, పంచాయితి కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు పరమేష్, వినోద్, విమల భీమా, శాంతి బాసు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, యువ నాయకులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం: సర్పంచ్

ప్రజాపక్షం/కొడకండ్ల: సమాజంలో పెరుగుతున్న బాల్య వివాహాలను అరికడుతూ బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పంచాయితిరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకునికెజిబివిపాఠశాలలో ఏర్పాటుచేసిన బాల గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. విద్యార్థులు పలు సమస్యలను బాల గ్రామ సభ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు తీర్మాణం పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎండీ షన్నా, పాఠశాల ఎస్‌వో జ్యోతి, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక గ్రామసభ



ప్రజాపక్షం/తరిగొప్పుల: బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నివారణ లక్ష్యంగా స్కోప్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థులంతా సమిష్టిగా కృసి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మనోజ్ కుమార్, తరిగొప్పుల ఇంచార్జి ముక్కెర అశోక్ యాదవ్, పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌లో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి



ప్రజాపక్షం/పాలకుర్తి: హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక భారత్ సమ్మిట్ ఫోర్జింగ్ ఎ న్యూ వరల్డ్ కార్యక్రమంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, వేటా వ్యవస్థాపక అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన సమావేశాలు చర్చా కార్యక్రమాలలో హాజరై అంతర్జాతీయ స్థాయిలో ప్రస్తుత పరిస్థితులు, సామాజిక అభివృద్ధి, మహిళా సాధికారత, భవిష్యత్తు ప్రపంచ నిర్మాణం వంటి అంశాలపై జరిగిన చర్చలను ఆసక్తిగా పరిశీలించారు. అదేవిధంగా రెండవ రోజు సమ్మిట్‌లో నిర్వహించిన సమావేశాలు, ప్యానెల్ చర్చలలో పాల్గొని ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు, సామాజిక అభివృద్ధి, మహిళా సాధికారాత, అంతర్జాతీయ సహకారం, భవిష్యత్తు ప్రపంచ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై జరిగిన చర్చలను ఆసక్తిగా పరిశీలించారు.

నేటి నుండి 18 వరకు నల్గొండలో 36వ జాతీయ మహాసభలు

ప్రజాపక్షం/పాలకుర్తి: ఈనెల 15 నుండి 18 వరకు నల్గొండలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను పురస్కరించుకుని ఈనెల 15న నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల సోమన్న, జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బమ్మెర గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సయ్య, యాకయ్య, పోతన, రాములు, యాకయ్య, కొమురయ్య, ప్రశాంత్, వీరసోములు, అంజయ్య, సోమయ్య, ఉప్పలయ్య, రాము, పోతన, సోంమల్లు, ఉప్పలయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.

బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం/పాలకుర్తి: భారత్ సమ్మిట్‌లో పాల్గొనడానికి విచ్చేసిన రాహుల్ గాంధీ దేశాన్ని విభజించే ధోరణికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం తెలిపేందుకు వెళ్లకుండా భారతీయ జనతా పార్టీ నాయకులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ముందస్తుగా పోలీస్‌లతో అరెస్టు చేయించడం అప్రజాస్వామికమని ఈ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. అరెస్టు చేసిన వారిలో దొంగరి మహేందర్, మారం రవికుమార్, పెనుగొండ సోమేశ్వర్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ ఫలాలను మాదిగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: నియోజకవర్గంలోని కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల మాదిగ విద్యార్థులు, ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఆర్‌పిఎస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు ఎడవెల్లి సోమచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వేల్పుల సూరయ్య మున్నూరు కాపు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా సాధించిన ఎస్సిఎవర్గీకరణ ద్వారా లభించిన 9 శాతం రిజర్వేషన్లను మాదిగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాదగిరి స్వామి మాదిగ, నరేష్, యాకయ్య, రామచంద్రు, ఎంఎస్‌పీ నాయకులు నాగరాజు, మహేందర్, అనిల్, అశోక్, సోమశేఖర్, రవి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కాట్రేవుల కుమార్

ప్రజాపక్షం/చిట్యాల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ఉద్యమకారుడు కాట్రేవుల కుమార్ నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల పలువురు ఉద్యమకారులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధనకు కృషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు.

గ్రీన్‌వుడ్ పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజాపక్షం/మహాదేవపూర్; బాలల హక్కులు,విద్య,ఆరోగ్యం,భవిశ్యత్తుపై అవగాహన కల్పించడమే లొక్యమని పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలోవిద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో బాలల దినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పిల్లల హక్కులు వారి విద్య ఆరోగ్యం భవిశ్యత్తు గురించి సవాళ్లను గుర్తించి వారికి మంచి ప్రగతిని అందించాలనే ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం బాలల దినోత్సవ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ రాజ్ కుమార్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డిసంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడి ఎన్నిక

ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండల రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యం లో చల్వాయి సోమలగడ్డ క్రాస్ పరిధిలో ఉన్న పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు కొమురెల్లి భూమిరెడ్డి ఎన్నికల పరిశీలకులుగా బద్దం సుదర్శన్ రెడ్డి,రెడ్డి వాసుదేవ రెడ్డి గార్ల సమక్షంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు అంతిరెడ్డి సత్యనానాయణ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన మండల కమిటీగా ఉపాధ్యక్షులు సామ వెంకటరెడ్డి,బేతి దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కట్ల జనార్దన్ రెడ్డి,కోశాధికారి మిర్యాల యాదగిరి రెడ్డి ,ప్రచార కార్యదర్శి చింతల సత్యనారాయణ రెడ్డి,కార్యదర్శులు సప్పిడి సతీష్ రెడ్డి,రావుల సంపత్ రెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డి,సామ ఉపేందర్ రెడ్డి,సామ శ్రీనివాస్ రెడ్డి ,ఏపురి మల్లారెడ్డి ,వనుకూరి అశోక్ రెడ్డి ,నూతన అధ్యక్షుడు అంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , మాజీ అధ్యక్షులు సూది రెడ్డి జనార్దన్ రెడ్డి, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, యానాల వెంకటరెడ్డి,బొబ్బ మధుసూదన్ రెడ్డి,పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణతోనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు

వేలేరు బాలల గ్రామసభలో కాజీపేట ఎసిపి పింగిళి ప్రశాంత్‌రెడ్డి



ప్రజాపక్షం /వేలేరు : నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని ప్రతిచిన్నారికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు,సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని కాజీపేట ఎసిపి పింగిళి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేలేరు మండలంలోని వివిధ గ్రామపంచాయితీ కార్యాలయాలలో గ్రామపాలక వర్గం ఆధ్వర్యంలో బాలల గ్రామసభలు నిర్వహించగా వేలేరు మండలకేంద్రంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల గ్రామసభకు కాజీపేట ఎసిపి పింగిళి ప్రశాంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు.బాలల హక్కుల పరిరక్షణ,విద్యాభివృద్ధి,పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిఒక్కరూ బాధ్యతగా కృషిచేయాలని సూచించారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కాజీపేట ఎసిపి ప్రశాంత్ రెడ్డి,ధర్మసాగర్ సిఐ శ్రీనివాస్,వేలేరు ఎసై నరేష్,పంచాయితీ కార్యదర్శి విజయ,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,లీలాభాయి,సిసి రమాదేవి, వివిధ గ్రామాలలో సర్పంచ్‌లు జక్కుల మౌనిక, మనో జ్,అశోక్,అనిత,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,పంచాయితీ కార్యదర్శులు,గ్రామపంచాయితీ సిబ్బంది,అంగన్ వాడీ టీచర్లు,మహిళా సంఘాల సభ్యులు,ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని బాలల హక్కుల పరిరక్షణకోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఎస్ఆర్‌కె పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శనివారం ముల్కనూర్‌లోని ఎస్ఆర్‌కే పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పిల్లలంటే ఎంతో ఇష్టపడే 'చాచా నెహ్రూ' చిత్రపటానికి పాఠశాల చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆదిరెడ్డి మాట్లాడుతూ.. బాలల విద్య, సమగ్ర అభివృద్ధి కోసం నెహ్రూ ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆటల పోటీలు, పాటలు, నృత్యాలు, సరదా ఆటలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులు సైతం



విద్యార్థులతో కలిసి ఆడిపాడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు. చివరగా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేయడంతో పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కూన రాజు , ఉపాధ్యాయ బృందం తిరుమణి, సదానందం, సంధ్యారాణి, అపర్ణ, రవళి, సంతోషి, సుమేర, సైనిక శ్రీ, జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

హనుమకొండ డిఎంహెచ్ఒ డాక్టర్ అప్పయ్య

ప్రజాపక్షం/హనన్‌పర్తి: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆరోగ్య సేవలో ఎలాంటి నిర్లక్ష్యంవహించకూడదని హనుమకొండ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్‌అప్పయ్య ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి సూచించారు. శనివారం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య హనుమకొండ న్యూశాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ,డిప్యూటీ డి ఎంహెచ్ ఒ డాక్టర్ ప్రదీప్ రెడ్డి హనన్ పర్తి ఆప్ గ్రేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కరుణా పురం సబ్ సెంటర్‌ను, మడికొండలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించా రు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలలోని రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేసి, అవి సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. ముఖ్యంగా చిన్నారులకు నిర్ణీత కాలపట్టిక ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.



వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5–కె రన్

ప్రజాపక్షం/జనగామ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, మొక్కలు నాటాలి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జనగామలో 5కె రన్ నిర్వహించారు. ఫౌండేషన్ ఏర్పడి ఏడవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నిర్వహించిన 5కె రన్‌ను జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. రన్ ఫర్ నేచర్ రన్ ఫర్ ఫ్యూచర్ పేరుతో ఈ కార్యక్రమం జరిగింది. ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ వైస్ ఛైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డిలు సంస్థ ప్రాధాన్యతను వివరించారు. జనగామ సిఐ సత్యనారాయణరెడ్డి ముందుండి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎలొనినో నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును కాపాడాలన్నారు. వాస్విక్ ఫౌండేషన్ అనేక సేవలు అందిస్తూ శనివారం ఏడవ వంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా 5కె రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యకమానికి అనేక మంది హాజరయ్యారని, జనగామ బలం



ఈ 5కె రన్‌లో అర్ధం అవుతుందన్నారు. సిఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవకులు మహేందర్ వర్మ, నూకల నర్సిరెడ్డి, రమేష్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వేలాద్రి యాకూబ్, వికాసూరెడ్డి, నవీన్, శ్రీశైలం, పిడిచందు, పిడి కిషన్, రాంరెడ్డి, ఆర్‌కె సాయికిరణ్‌రెడ్డి, నరేష్, నవీన్, రాజు, డిజె అశోక్, వాకర్స్, రన్నర్ అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జనగామలోని బతుకమ్మ కుంట నుండి ఆర్‌అండ్‌బి అతిథి గృహం నుండి మళ్లీ బతుకమ్మ కుంటకు చేరుకున్నారు.

నెహ్రూ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి

ప్రజాపక్షం/శాయంపేట : ఆధునిక నవ భారత నిర్మాణంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూది కీలకపాత్ర అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలోను ప్రధాన మంత్రిగా నవభారత నిర్మాణంలో నెహ్రూ పాత్ర కీలకమైనదని, నెహ్రూ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్ కునుమ శరత్,బాసని ప్రకాష్, చింతల రవిపాల్, చిందం రవి, మారపల్లి కట్టయ్య, రవీందర్,ప్రపంచ రెడ్డి, శంకరాచారి,వరదరాజు చిరంజీవి, పత్తి శీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడే షైన్ కళాశాల స్కాలర్షిప్ టెస్ట్

ప్రజాపక్షం/హనుమకొండటౌన్: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో షైన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షైన్ స్కాలర్షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్ నేడు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యలో ప్రతిభ ఆధారంగా స్కాలర్షిప్ లు అందించేందుకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్ష ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు హనుమకొండ బాలసముద్రంలోని షైన్ జూనియర్ కళాశాల సిఒ క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.10వ తరగతి చదువుతున్న, పూర్తిచేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షైన్ విద్యాసంస్థల చైర్మన్ కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్ల కొరకు 88866919 70,88 86691973 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్ -14 సెపక్తా క్రీడలు

ప్రజాపక్షం/జనగామ : జనగామ జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 సెపక్తా క్రీడలు శనివారం ముగిశాయి. రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల నుండి వంద మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా క్రీడల్ని ప్రారంభించగా అంగరంగ వైభవంగా జరిగాయి. బాలికల విభాగంలో వరంగల్ ప్రథమ స్థానంలో నిలవగా నిజామాబాద్ ద్వితీయ స్థానంలో, మహబూబ్‌నగర్ తృతీయ స్థానంలో నిలిశాయి. బాలుల విభాగంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా అదిలాబాద్ ద్వితీయ, మహబూబ్‌నగర్ తృతీయ స్థానంలో నిలిశాయి. విజేతలకు జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమని బహుమతులు ప్రధానం చేశారు. పలువురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. జాతీయ స్థాయికి ఎంపికైన వారిలో బాలుర విభాగంలో కె రిషగ్యాన్, సిహెచ్ హరీష్, ఆర్ గణేష్, ఇమ్మానియల్, ఎస్ ప్రణన్, కె బేగందర్, కే రేవంత్‌కుమార్ ఉండగా బాలికల విభాగంలో దేవసోత్ స్వప్న, సేనావత్ శ్రీవిద్య, అంజని సాత్విక, టి త్రివేణి, స్నేహకుమారి, మాలోతు నందిని, మంద రుత్విక, పి రిషిత ఉన్నారు. మూడు రోజుల పాటు జరిగిన క్రీడలకు ఏర్పాట్లు చేసిన వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఒ నరసింహారావు, విద్యా శాఖ ఎడి శ్రీనివాస్, ఎట్టివిఎఫ్ జిల్లా కార్యదర్శి గోర్‌సింగ్, పరిశీలకులు హరికృష్ణ, సెపక్తా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నిర్వహణ కమిటి వాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ప్రజాపక్షం/ములుగు: ములుగు మండలం దే వగిరిపట్టణంలోని మై నారిటీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాయపడిన ఆర్మీ జవాన్‌కు గ్రామస్తుల సత్కారం

ప్రజాపక్షం/చిట్యాల : మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోలకొండ రాజకుమార్ ఇండియన్ ఆర్మీలో హవల్దారుగా శ్రీనగర్‌లో విధులు నిర్వహిస్తుండగా రెండు నెలల క్రితం విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కొండ చెరియలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర గాయాలతో ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొంది గ్రామానికి తిరిగి రాగా శనివారం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ జన్నే సురేష్ ఆధ్వర్యంలో రాజకుమార్ ఆరోగ్య విషయాలు తెలుసుకుని విధి నిర్వహణలో చూపిన ధైర్య సాహసాలను ప్రశంసించి అతనికి మనోధైర్యం కలిపించి త్వరగా కోలుకోవాలని తిరిగి దేశ రక్షణ కోసం సేవ చేయాలని రాజకుమార్‌కు సర్పంచ్ గ్రామస్తులతో కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సదానందం, ఉప సర్పంచ్ నల్ల అశోక్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పిట్ట సురేష్, గోపగాని సదానందం, నల్ల బుచ్చయ్య, ఎల్ల గొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/రేగొండ : పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం గోరికొత్తపల్లి మండలంలో 289 మందికి నూతన సామాజిక భద్రత పింఛన్లు, 24 మందికి రూ.8లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించే ందుకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సా య ం అందిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర చికిత్సలకు ఎల్‌ఓసి సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు స ంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ని యోజకవర్గంలోని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపా రు. ఈ కార్యక్రమలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,కా ం గ్రెస్ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య ఆరోగ్యం ముఖ్యం

ప్రజాపక్షం/గూడూరు : భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.సందర్భంగా చిన్నారుల హ క్కులు వారి భవిష్యత్తు పట్ల సమాజం నిర్వహించాల్సిన బాధ్యతలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంఓల గ్రామ సర్పంచ్ బండ కృష్ణి మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తుకు పునాదులని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య మెరుగైన ఆరోగ్యం సమాన అవకాశలు కల్పించడంతో పాటు ప్రేమానురాగాలతో కూడిన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యత అని పే ర్కొన్నారు. పిల్లల ప్రతిభను గుర్తించి వారి ని ప్రోత్సహించినప్పుడే వారు అన్ని రంగా ల్లో రాణించగలరని అన్నారు. బాలల విద్య ఆరో గ్య ం సంక్షేమం విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

మధుమేహంపై ముందస్తు చర్యలే ఆరోగ్యానికి రక్షణ

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : డయాబెటిస్ ను ముందుగానే గుర్తించడం, సరైన సమయంలో చికిత్స ప్రారంభించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని సీనియర్ డయాబెటిస్ వైద్య నిపుణులు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ అందిస్తున్న ఎర్లీ యాక్షన్ట్ అండ్ యాబెటిస్ సందేశంలో భాగంగా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ముఖ్యంగా కుటుంబంలో మధుమేహ చరిత్ర ఉన్నవారు, అధిక బరువు ఉన్నవారు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం, రోజువారీ వ్యాయామం, బరువు నియంత్రణతో మధుమేహం వచ్చే



ప్రమాదాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.మధుమేహం ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సూచనల ప్రకారం చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు.“మధుమేహం విషయంలో ఆలస్యం చేయకుండా ముందుగానే గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవడమే ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు మార్గం” అని పిలుపునిచ్చారు.

సర్వీస్ రూల్స్ ను రూపొందించి అమలు చేయాలి



టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్

ప్రజాపక్షం/నడికూడ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడికూడలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రావుల రమేష్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉండాలనే హేతుబద్ధీకరణ జీవో 25ను వెంటనే సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక టీచర్ చొప్పున నియమించాలని కోరారు.ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.మూడేళ్లు గడిచినప్పటికీ ఉద్యోగులకు పీ ఆర్సీ అమలు చేయకపోవడంతో ఉద్యోగులంతా అసంతృప్తిగా.తెప్పించమని 50 శాతం ఫిట్నెంటుతో పిఆర్సి ని ప్రకటించాలని కోరారు ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి మండల విద్యాధికారుల జిల్లా ఉపవిద్యాధికారుల పోస్టులను ప్రమోషన్ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏకీకృతసర్వీసెస్ సమస్యలను పరిష్కరించాలని కేజీబీవీ టీచర్లను రెగ్యులరైజ్ చేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మ య్య,మండల బాధ్యులు లకుం భాస్కర్,రవి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

లహరి పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలు

ప్రజాపక్షం/రాయపర్తి : మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలకు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు(ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు) వేషధారణల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి రవిచందర్ మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ 1889 సంవత్సరం నవంబర్ 14వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో జన్మించారు. ఆయన తండ్రి మోతిలాల్ నెహ్రూ తల్లి స్వరూప రాణి జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ మొదటి ప్రధానమంత్రి, స్వతంత్ర సమరయోధుడు నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టమని అందుకే ఆరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను వివిధ దుస్తులతో వేషధారణ పోటీల్లో పాల్గొనేలా ఉత్తేజ పరిచారని వారిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ నిత్యశ్రీ, వేదశ్రీ గోపికలుగా, తేజశ్రీ రిషిక...రాణి రుద్రమదేవిగా, ఎన్ రాజేశ్వరి, జె రాజేశ్వరి..భరతమాతగా, ఆఫీస్ పాషా..భగత్ సింగ్‌గా, రాజేందర్, వికిందర్....ఆదిమానవులుగా, వెంకటేష్..గొర్ల కాపరిగా, శివ యారిత్విక్..సార్లుగా రింషా..సోది అమ్మగా, ముస్కాన్..డాక్టర్‌గా, రశ్మిత, సహన్యా..టీచర్లుగా, అమిత్‌పా అయ్యో పాష..అంబేద్కర్‌గా, శ్రీకర్..పోలీసుగా డి రిత్విక్..రైతుగా, రియా న్సిక..డాక్టర్‌గా, మనుశ్రీ..భరతమాతగా, మనుశ్రీ.. ట్రెడిషనల్ గర్ల్‌గా, సహేరా..దూలంగా హదియా మేఘన టీచర్లుగా, యష్టవర్ధన..గుజరాతి అమ్మాయిగా, జోహాన్... జవహర్‌లాల్ నెహ్రూగా, సాన్విష్...డాక్టర్‌గా అబూతలహా..ఆర్మీగా కే రియాన్స్ యాదవ్, హిమవేదాన్ని...పోలీసులుగా, వియాన్స్ యాదవ్..ఆర్మీగా, ఎస్ ఆద్య..ట్రెడిషనల్ గార్లుగా వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు జ్యోతి, స్వర్ణలత, స్రవంతి, రవళి, పాల్గొన్నారు.



పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/మహాదేవపూర్ : మండలకేంద్రంలో భారత దేశ తొటి ప్రధాని స్వాతంత్ర్య సమర యోధుడు ఆధుని భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహా నేత పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతం త్ర్య పోరాటంలో నెహ్రూ చేసిన సేవలను, స్వాత ంత్ర భారత తొలలలి ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.నెహ్రూ దేశంలో ప్రజాస్వామ్యం వ్యవస్థ బలోపేతానికి,పారిశ్రామిక అభివృద్ధి, విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి విశేష కృషి చేసారని అన్నారు. దేశ భవిశ్యత్ తరాల కోసం విద, విజ్ఞానం, సమానత్వం, లౌకికవాదం వంటి విలువలకకు ప్రాధాన్యత ఇచ్చారని పిల్లలంటే ప్రేమ చూపించేవారని దేశవ్యాప్తంగా చాచ నెహ్రూ అంటారని అన్నారు.జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలు, నేటి తరానికి ప్పూర్తిదాయకమని కాంగ్రేస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు,లౌకికవారం,సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో,పిఏసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, అంబట్‌పల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు,మాజీ ఎంపిటిసి ఆకుతోట నుదాకర్,కాళేశ్వరం దేవస్థాన మాజీ చైర్మెన్ గుడాల శ్రీనివాస్,కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి,డైరెక్టర్లు కుంభం పద్మ,అశోక్ నాయకులు తన్నీరు రాఘవేంద్ర,కోట సమ్మయ్య,శివరాజ్,జగదీష్,సాంబయ్య, పాల్గొన్నారు.

హమాలీల కష్టాల్లో భాగస్వామిగా కాజిపేట ఎసిపి ప్రశాంత్‌రెడ్డి

ప్రజాపక్షం/వేలేరు : నిత్యం శ్రమిస్తూ కుటుంబ పోషణకోసం కష్ట పడుతున్న హమాలీ కార్మికుల కష్టాలను స్వయంగా ఎదుర్కొనేందకు కాజిపేట ఏసిపి పింగిళి ప్రశాంత్‌రెడ్డి ముందడుగు వేశారు. పోలీస్ అధికారిగా విధులు నిర్వహిస్తూనే సామాన్యకార్మికుల శ్రమను గుర్తిస్తూ వారితో కలిసి బస్తాలు మోసి వారి కష్టాల్లో భాగస్వాములయ్యారు.శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలోని హమాలీ కార్మికులతో ఆయన కొద్దిసేపు గడిపారు.ఈసంధర్భంగా కార్మికులు నిత్యం బస్తాలు మోస్తూ పడుతున్న శారీరక శ్రమను స్వయంగా అనుభవించేందుకు వారితో కలిసి బస్తాలు మోశారు దీంతో హమాలీ కార్మికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురవడంతో పాటు ఏసిపి చొరవను అభినందించారు.అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ హమాలీ కార్మికులు ప్రతిరోజు ఎంతో శారీరక శ్రమకు ఓర్చుకుంటూ కుటుంబ పోషణ కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు.నిత్యం బస్తాలు మోస్తూ శారీరక శ్రమతో కుటుంబ బాధ్యతలను సైతం మోస్తున్నారని,వారికష్టం,క్రమశిక్షణ,కుటుంబం పట్ల బాధ్యతాభావం గర్వించదగ్గ విషయాలని కొనియాడుతూ కార్మికుల శ్రమను ప్రతిఒక్కరూ గౌరవించాలని వారికష్టాన్ని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. పోలీస్ అధికారిగా తన విధుల పరిధిని దాటి సామాన్య కార్మికుల కష్టాలను స్వయంగా తెలుసుకొంటూ వారితో కలిసి బస్తాలు మోయడం ద్వారా మానవీయ కోణాన్ని చాటుకున్నారు .ఒకవైపు పోలీస్ శాఖ విధుల సమీక్ష,మరోవైపు కష్టజీవుల పట్ల ఆప్యాయత గౌరవాన్ని ప్రదర్శించిన ఆయన తీరు మల్లికుదుర్ల గ్రామస్తులతో పాటు,హమాలీ కార్మికులను ఆకట్టుకుంది.ఈసంధర్భంగా ఏసిపి చూపిన చొరవ వేలేరు మండల ప్రజలు సైతం ఎసిపి పింగళి ప్రశాంత్‌రెడ్డిపై హర్షం వ్యక్తం చేయడం చేస్తున్నారు.

పురాతన బావి శ్రమదానంతో శుభ్రం

ప్రజాపక్షం, కమలాపూర్ : స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ లోని పురాతన రామగుండం బావి శుభ్రం చేశారు. గ్రామపంచాయతి సిబ్బందితో కలిసి గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ సహా వార్డు సభ్యులు ఈ శనివారం ఊరు కోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమం 1,2వ వార్డుల్లో నిర్వహించారు. బావితో పాటు మురికి కాలువలు, రోడ్డు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... అనేక కరువు, కాటకాలు పచ్చిన సమయంలో గ్రామాన్ని ఇదే బావి ఆదుకుంది. అటువంటి బావిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులు అందరి పై ఉందన్నారు. శుభ్రం చేసిన బావిని పరిశుభ్రంగా పరిరక్షించుకోవాలని గ్రామస్థులను సర్పంచ్ కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి గ్రామస్థులు వారి ఇండ్లలో ఉన్న చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతి ట్రాక్టర్ లోనే వేయాలని డ్రైనేజీలలో వేసి అపరిశుభ్రం చేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దిన వారవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు మార్క అశోక్, ఆవునూరి తిరుపతి, పిల్లి సతీష్, ఎండపెల్లి మల్లారెడ్డి, మౌటం నాగరాజు, పుల్ల ఐలయ్య, బాలసాని కుమారస్వామి, పచ్చిమట్ల కుమారస్వామి, ప్రగతి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొంతకొండ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎంఎల్‌ఏ దొంతి

ప్రజాపక్షం/నెక్కొండ : కష్టసుఖాల్లో ప్రజలకు తోడగా నిలవడమే ప్రజా ప్రతినిధుల బాధ్యత అన్న రీతిలో నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి వ్యవహరించారు. నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన కాసం భద్రమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపిపి ఆవుల చంద్రయ్య, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లావుద్యా తిరుమల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ పిసిఎస్ చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, గరికపాటి హన్మంతరావు, బండి శివకుమార్, రావుల మహిపాల్‌రెడ్డి, కొమ్మా రెడ్డి రవీందర్ రెడ్డి, షేక్ షబ్బీర్, రావుల తిరుపతిరెడ్డి, బోడ శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతి వైద్యం శ్రేయస్కరం



ప్రజాపక్షం/గజ్వేల్ : దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతి వైద్యం శ్రేయస్కరమని హంస హోమియోపతి మెడికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఉమేష్ స్పష్టం చేశారు. శనివారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వద్ద హంస హోమియోపతి కళాశాల ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఉమేష్ మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాలతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు తెలిపారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి వైద్యుల సలహా మేరకు తగిన చికిత్స తీసుకుంటే ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చని, మధుమేహంతో బాధపడుతున్న రోగులు ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. అలాగే హంస హోమియోపతి వైద్య కళాశాల ఆధ్వర్యంలో వ్యాధులపై అవగాహన కల్పించేందుకు నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధులతో బాధపడుతున్న రోగులు క్షీరసాగర్ హంస హోమియోపతి ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలను పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే మోకీలు అరిగిపోయే అర్థరైటిస్ ఉన్నప్పుడు వైద్యుల పర్యవేక్షణలోనే మందులు వాడాలని, వయస్సు పెరిగే కొద్దీ ఎముకల్లో క్షీణత కారణంగా కీళ్ల, మోకాలి నొప్పులు వస్తాయని ఆన్నారు. పిఆర్పి చికిత్సతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అసలు శస్త్ర చికిత్స చేయాల్సిన అవసరం ఉండదని చెప్పారు . ప్రతిరోజు వినియోగించే అవయవాల్లో మోకాలు అత్యంత కీలకమైన అవయవమని, సమర్థవంతమైన అన్ని రకాల కీళ్ల నొప్పుల కోసం హోమియో వైద్యం ఎంచుకోవచ్చని డాక్టర్ ఉమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ బాబు, వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన గ్రంధాలయ ఛైర్మన్



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల చిరునవ్వులే సమాజానికి వెలుగులు



ప్రజాపక్షం/రామాయంపేట: చిన్నారుల చిరునవ్వులే సమాజానికి వెలుగులని వారి కలలే రేపటి భారతదేశ నిర్మాణానికి పునాదులని ఎంపీడీవో షాజిలోద్దిన్ అన్నారు. శనివారం మండల పరిదిలోని రాయిలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల్లో సర్పంచు గట్టు సుశీలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బాలుడు, బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు గట్టు ప్రశాంత్, పంచాయతి కార్యదర్శి మహేందర్, ఉపసర్పంచు గజం ప్రశాంత్, వార్డు సభ్యులు జిన్న మంజుల, శ్రీనివాస్, సిద్ధరాములు, శ్రీశైలం, ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి, పాఠశాల ఉపాధ్యాయులు బాపురెడ్డి, ఏగొండ, స్వామి, రజనీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు సార్ధ శ్యామల, ఆశావర్కర్ లక్ష్మీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట వంశీదర్‌రావు



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపల్లి హనుమాన్ గుడి వద్ద బొలు శివాణి కిరాణా కొట్టు నడపుకుంటు జీవనం సాగిస్తుండగా ప్రమాదవశాత్తు దీపావళీ రోజున కిరాణా కొట్టు దగ్గమై సమారు 3లక్షల నష్టం వాటిల్లింది. ఈవిషయాన్ని తెలుసుకున్న కెవిర్ ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వంశీదర్ రావు శనివారం సంఘటన స్థలాన్ని పరామర్శించి బాధితులను ఓదార్చారు. ప్రమాదం ఏలా జరిగిందో వారిని అడిగితెలుసుకున్నారు. అనంతరం కిరాణాషాపు పునర్నిర్మాణానికి సహాకరిస్తానని వారికి భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ ట్రస్టు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం



ప్రజాపక్షం/గజ్వేల్ : నేటితరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాల్సిన బాధ్యత గురువులపై ఉందని సెయింట్ మేరీస్ హై స్కూల్ చైర్మన్ గోపు ఇన్నారెడ్డి స్పష్టం చేశారు. శనివారం ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల డైరెక్టర్ థామస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. పాఠశాలలో రెండు రోజులుగా జరిగిన క్రీడా పోటీల విజేతలకు వారు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో ఓటమి చెందిన విద్యార్థులు నిరుత్సాహ పడకుండా, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా, దృఢంగా తయారవుతారని స్పష్టం చేశారు. క్రీడలతో ఐక్యతా భావం పెంపొందడంతో పాటు స్నేహ సంబంధాలు బలపడతాయని చెప్పారు. షర్ట్ వేసుకుంటే మనిషికి విలువ రాదనీ, పుస్తకం పట్టుకుంటేనే మనిషికి నిజమైన విలువ వస్తుందని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, చదువును ప్రేమించాలని సూచించారు. ఎల్నినో ప్రభావంతో వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్న దృష్ట్యా విద్యార్థులు, తల్లిదండ్రులు మొక్కలు నాటాలని సూచించారు. ఇళ్లలో, పాఠశాలల్లో నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడాలని, పిల్లలు మొబైల్ ఫోన్లకు కేటాయించే సమయాన్ని తగ్గించాలని కోరారు. విద్యార్థుల సమగ్ర వికాసం కోసం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అనేక ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుండగా, విద్యార్థులు క్రీడల్లో ఛాంపియన్లుగా ఎదగడానికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసం కోసం యోగా, కరాటే, డ్యాన్స్ తరగతులు, పుస్తక పఠన తదితర వాటిపై దృష్టి పెట్టి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

అపరాజిత మాత ఆలయంలో చండీ మహాయాగం



ప్రజాపక్షం/మెదక్ : మెదక్ పట్టణంలోని 5వ వార్డు ఇంద్రపురి కాలనీలోని శ్రీ అపరాజిత మాత దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చండీ మహాయాగం, లక్ష పుష్పార్చనలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్, స్థానిక కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ జుబెర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ లు ఆర్కే. శ్రీనివాస్, మాయ మల్లేశం, నాయకులు ప్రభు రెడ్డి, కృష్ణ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుపై అంక్షలెందుకు..?

రైతులను గందరగోళానికి గురిచేస్తున్న అధికారుల ద్వంద వైఖరి

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు



ప్రజాపక్షం/రామాయంపేట: జిల్లాలో సమృద్ధిగా వర్షపాతం నమోదైందని అధికారులు నివేదికలు ఇస్తుండగా మరోవైపు వరి సాగుపై అంక్షలు ఎందుకు పెడుతున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు ప్రశ్నించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా ఒకే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి మిగతా చోట్ల సమృద్ధిగా వర్షపాతం నమోదైనట్లు గుర్తించిన అదికారులు ఇప్పుడు వరి వేయవద్దనడం వెనుక ఉన్న మతలబు ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రామాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో పంటలు ఎండిపోయినప్పటికి కరువు మండలంగా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా కార్యాలయాల్లో కూర్చొని తీసుకొనే నిర్ణయాలతో రైతులు గందరగోళానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వరి విత్తనాల విక్రయాలను నిలిపివేయాలని వ్యాపారులకు ఇచ్చిన ఆదేశాలను వెనక్కు తీసుకోవాలని కలెక్టర్‌ను రాగి రాములు డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వారిని మరింత ఇబ్బందులకు గురిచేయకూడదని, అధికారుల తప్పుడు నిర్ణయాలతో రైతుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారకూడదని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వరి సాగు విత్తనాల విక్రయాలపై స్పష్టత ఇవ్వాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రకటించారు.

హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత..

ప్రజాపక్షం/బెజ్జంకి : మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలో శ్రీ స్వయంభూ కాలభైరవ అధిష్టాన ప్రత్యంగారా దేవి దేవస్థాపం ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి 26 వరకు నిర్వహించనున్న కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ శనివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు తన్నీరు గౌతం రావు,బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్,శ్రీనివాస్ గుప్తా,బోయినిపల్లి శ్రీనివాస్ రావు,దీటి బాల్‌నర్సు,యాదవ సంఘం మండలాధ్యక్షులు నలువాల స్వామి యాదవ్,కల్లూరి అజయ్,అన్నాడి రాంచంద్రం,గాండ్ల శ్రీనివాస్,పిడిశెట్టి సంపత్,కుంభం రవి,గొల్లపల్లి ఎల్లయ్య,అర్చకులు నాగసాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం



చైర్మన్ మల్లేశం



వైస్ చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాపక్షం/నర్సాపూర్ : నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు ప్రభుత్వం నియామకాలు చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ 3వ పాలకవర్గాన్ని నియమిస్తూ జీవో ఆర్టీ నంబర్ 787, జారీ చేసింది. నూతన పాలకవర్గం రెండేళ్ల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగనుంది.

నూతన పాలకవర్గం : చైర్మన్‌గా గుర్రాల మల్లేషం, వైస్ చైర్మన్‌గా పట్లోరి శ్రీనివాస్ రావు నియమితులయ్యారు. సభ్యులుగా మహ్మద్ రియాజ్ అలీ, గడ్డం మేఘమాల, సార వీరా గౌడ్, కుల్పగూరు అంజయ్య, దొంతిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కొండారెడ్డి గారి విట్టల్ రెడ్డి, రామె రవి శంకర్, దేవావత్ రమేష్, సూర్యాపేట శ్రీనివాస్ రెడ్డి, శివన్న గారి శివప్రసాద్ గౌడ్, నోముల హనుమంత్, చి. శ్రీనివాస్ నియమితులయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా పిఏసిఎస్ చైర్మన్ మహ్మద్ నగర్, జిల్లా మార్కెటింగ్ అధికారి మెదక్, సహాయ సంచాలకులు వ్యవసాయ శాఖ నర్సాపూర్, మున్సిపల్ చైర్‌పర్సన్ నర్సాపూర్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా నియమితులైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు రైతులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కాళ్లకల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో శనివారం బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఇర్ఫాన్, కాజా మొయినుద్దీన్, సృజన, కనిగిరి కృష్ణ, మల్లేష్ యాదవ్, నేతికుంట సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ నర్సింలు, నాయకులు నరేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభలు

ప్రజాపక్షం/నిజాంపేట్ : మండలంలోని నగరం, చౌకత్ పల్లి, వెంకటాపూర్ కె, గ్రామంల్లో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలల దినోత్సవ గ్రామ సభను సర్పంచ్ అంతంపల్లి సుశీల అధ్యక్షతన నిర్వహించి సభలో మాట్లాడుతూ సమాజ రుగ్మతలు ఆయిన బాల్య వివాహాలు, బాల కార్మికులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, స్కూల్ డ్రాప్ జౌట్ గురించి పిల్లలకు వివరించి బాల్య వివాహానికి వ్యతిరేకంగాప్రతిజ్ఞ చేయుట జరిగింది. అలాగే పిల్లలకు బహుమతులు, స్వీట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ప్రేమ, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ ఉమారాణి, ఉప సర్పంచ్ గజం ప్రవీణ్, వార్డు సభ్యులు మహేష్, శ్రీనివాస్, టీచర్ ప్రవంతి, మధుసూదన్ రెడ్డి, ఏఈ వీరేశం, అంగన్వాడి టీచర్ స్వప్న, యశోద, రజిత ఆయా గౌరీ, ఫీల్డ్ అసిస్టెంట్ కౌలాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాపక్షం/గజ్వేల్ : జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా అహ్మదీపూర్ ఉన్నత పాఠశాలలో బాల స్నేహ పూర్వక ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, రక్షణ కల్పించి నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలల హక్కులను కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలల భద్రత, హక్కులు, సంక్షేమం, ప్రాధాన్యత తదితర వాటిపై చర్చించారు. గ్రామాలను బాల స్నేహపూర్వక పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయి నుంచే కృషి చేయాలని, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాలలపై జరిగే వేధింపులు, వివక్ష, నిర్లక్ష్యాన్ని అరికట్టేందుకు అవగాహన పెంచాలని, ఇందుకు అనుగుణంగా వారిలో సామాజిక స్పృహ ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి చిన్నారికి జనన ధృవీకరణ పత్రాలు, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, టీకాలు, రక్షిత మంచినీరు అందేలా చూడాలని, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పేదరికం కారణంగా ఒక్క విద్యార్థి కూడా చదువుకు



దూరం కాకూడదని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి చెడు వ్యసనాల బారిన పడకుండా సమాజంలో మేధావుల జీవితాలను ఆదర్శంగా తీసుకోని జీవితంలో స్థిరపడాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, నాయకులు రమేష్ గౌడ్, అహ్మద్, కనకరాజు, రాములు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోసం... నవంబర్ 17న ఉద్యోగుల సామూహిక సెలవు

ప్రజాపక్షం/గజ్వేల్ : సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టిఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 17న సామూహిక సెలవు పెడుతున్నట్లు గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు వెలుగు నరేందర్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కోశాధికారి ఎల్ల రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ చారితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



నవంబర్ 17వ తేదీన సిపిఎస్ ఉద్యోగులు సెలవు పెట్టి గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నవంబర్ 17వ తేదీ 2023 రోజున మేనిఫస్టో విడుదల చేస్తూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు నరసింహ మొహినుద్దీన్, విద్యాసాగర్, సురేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు..

ప్రజాపక్షం/బెజ్జంకి : భారత తొలి ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకోని శనివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో సర్పంచ్ బైర మానస రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం,విద్య,క్రమశిక్షణపైనే భవిష్యత్తు ఆధారపడి ఉందని తల్లిదండ్రులు తప్పనిసరి పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

ప్రజాపక్షం / కొల్చారం : భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్‌పూర్ గ్రామంలో సర్పంచ్ దేవొసింగ్ ఆధ్వర్యంలో చిన్నారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ సేవలను స్మరించుకుంటూ చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం, గుడ్లు, భోజనం నాణ్యతతో అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయిని వెంకట



నరసింహులు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ధనమ్మ, ఆశా వర్కర్ నాయిని నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ, వార్డు సభ్యులు సంతోష్ భాస్కర్, సింధు అనసూయ, మధులత, కుమారస్వామి, మండల నాయకులు రాయన్న, రాములు, యేసు రాజు, మల్టీపర్పస్ వర్కర్లు ప్రభుదాస్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. శనివారం వర్గల్ లో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, సర్పంచ్ జయభారతి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సిఈఓ జితేందర్ రెడ్డిలతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు దళారులకు విక్రయించి నష్టపోవద్దని తెలిపారు. ముఖ్యంగా అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పండించిన ప్రతి పంట కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రావాలని, అలాగే నిర్దేశించిన నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కోరారు. గ్రేడ్ మొదటి రకం ధాన్యానికి రూ 2461/ సాధారణ రకం ధాన్యానికి రూ 2441/ మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. ఎల్లినో దృష్ట్యా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకొని సాగు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంట వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాగనోళ్ల మోహన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ కాదు.. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పండి



ప్రజాపక్షం/మెదక్ : తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ విమర్శించారు. మెదక్ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి ప్రజాధనంతో భరత్ సమ్మిట్ నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. సమ్మిట్ వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు, పెట్టుబడులు, నిరుద్యోగులకు కల్పించే ఉద్యోగాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. బీజేపీ నాయకలను నిర్బంధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, లోకబోయిన లోకేష్, అల్లం మధు, సరిత, కర్రోళ్ల స్వామి, కర్రె పోచయ్య, భాను ప్రసాద్, వేణు, బాబు, కిష్టయ్య, వరప్రసాద్ తదితదర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

2054 సర్వే నంబర్ భూ వివాదంపై తప్పుడు ప్రచారం తగదు

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట పట్టణంలోని 2054 సర్వే నంబర్‌లో ఉన్న భూమికి సంబంధించి సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని మాజీ కౌన్సిలర్ వరాల సురేష్, బాధితుడు రాజిరెడ్డి స్పష్టం చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా తమపై ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని వారు అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2054 సర్వే నంబర్‌లోని ప్లాట్లకు సంబంధించి మధ్యవర్తులు తమకు వివరాలు తెలియజేసి, సంబంధిత డాక్యుమెంట్లను చూపించారని తెలిపారు. అంతేకాకుండా భూమికి



సంబంధించిన చట్టపరమైన అంశాలపై న్యాయ నిపుణుల నుంచి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తర్వాతే కొనుగోలు చేపట్టామని స్పష్టం చేశారు. ఇతరుల ప్లాట్లను కబ్జా చేయాల్సిన అవసరం తమకు లేదని, అలాంటి ఉద్దేశం కూడా తమకు లేదని స్పష్టం చేశారు. అయితే కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా తమపై తప్పుడు అభిప్రాయం కలిగించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు . ఏదైనా అభ్యంతరాలు లేదా భూమికి సంబంధించిన వివాదాలు ఉంటే సంబంధిత ఆధారాలతో చట్టపరంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల సగేష్ ,గూడూరి రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మంజీరా విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వాసవి జితెందర్‌గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలు జరుపుకోవడం సంతోషకరం అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలపై మార్కులు, ర్యాంకుల ఒత్తిడి పెరుగుతుందని ఇది వారి మానసిక వికాసంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులలోని సృజనాత్మకత, ఆలోచన శక్తి నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల ప్రాంగణమంతా చిన్నారుల సందడితో ఉత్సాహంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు సంధ్య, శ్రీశైలం, అనిల్, శ్రీనివాస్, సుదాకర్, శ్రీనితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సాగు చేయని భూములను చూపిస్తూ అక్రమ వసూలు



ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండలం బందారంలో వెలుగులోకి వచ్చింది. పంటలు వేసుకున్న రైతులకే ప్రయోజనాలు అందే విధంగా ప్రభుత్వాలు పంట నమోదు ప్రక్రియను చేపట్టింది. అందుకుగాను ప్రక్రియ వేగవంతం కావడం కోసం ప్రతి గ్రామంలో ఇద్దరి యువకుల సహాయం తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. ఇదే అదనుగా భావించిన బందారం గ్రామంలో పంట నమోదు కోసం ఏర్పాటు చేసుకున్న సత్తయ్య అనే యువకుడు బీడుగా ఉన్న భూముల రైతుల బలహీనతను ఆసరా చేసుకుని పంటలు వేయకుంటే రైతుబంధు రాదని ఇతర ఏ ప్రయోజనాలు కూడా అందయని చెబుతూ వారిని బెదిరిస్తూ ఇప్పటికే మీ భూమి పంట వేసుకోలేదని రికార్డులో నమోదయిందని దానిని తీసివేయాలంటే డబ్బులు కావాల్సిందేనని చెప్తూ వారి వద్ద నుంచి అందిన కాడికి వసూలు చేశాడు.

రూ 5 లక్షల విలువైన ఎల్ఓసిలను అందించిన ఎమ్మెల్యే జిఎమ్ఆర్

ప్రజాపక్షం/పటాన్ చెరు : నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించి వారికి ఆర్థికంగా వెన్ను దన్నుగా నిలవడంతో ముఖ్యమంత్రి సహాయ



నిది అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కమ్మరి సూజత రామచందాపురానికి చెందిన బండి సుజాతలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదుపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసన సభ్యులు జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వారికి మంజూరైన రూ. 5 లక్షల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాలను శనివారం ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ,శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, మాజీ జడ్పీటీసి సుదాకర్‌రెడ్డి ,రామచంద్రాపురం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేటి ఆరోగ్య నియమాలే రేపటి బాల బాలికల బంగారు భవిష్యత్తు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : నేటి ఆరోగ్య నియమాలే రేపటి బాల బాలికల బంగారు భవిష్యత్తు అని బిజెపి ఎండోమెంట్ సెల్ అడ్వైజర్, ప్రముఖ యోగా గురువు పోషాల శ్రీనివాస్ అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా ఎన్జీవోస్ కాలనీలో ఉన్న వాగ్దేవి స్కూల్లో జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి పోషాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన బాల బాలికల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి అనారోగ్యానికి గురి చేసే ఆహార పదార్థాలను తిని అనేక అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటూ మానసిక శారీరక రుగ్మతలకు గురి అవుతున్నారని ఈ కార్యక్రమంలో వాగ్దేవి స్కూల్ డైరెక్టర్ వాసుదేవా రెడ్డి అధ్యాపక బృందం, బాల బాలికల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో బాల బాలికలు పాల్గొన్నారు.

పటాన్ చెరు రూ. 2.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు పరిదిలోని జేపి కాలనీ పటాన్ చెరు డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రూపకల్పన చేస్తూ ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శనివారం పటాన్‌చెరు ,జేపి కాలనీ డివిజన్ల పరిధిలోని వివిధ కాల నీలలో రూ. 2 కోట్ల 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు యూజీడీలు, వర్షపు నీటి కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. నూతన రహదారులు నిర్మాణంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని భూగర్భ డ్రైనేజీ, వర్షపు, నీటి కాలువల నిర్మాణంతో మురుగునీరు, వర్షపు నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ప్రజల సహకారంతో ప్రతి కాలనీకి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తామన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, భిక్షపతి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీదర్‌చారి, ప్రకాష్ రావు, వృథ్వీరాజ్, రామ్మోహన్ వివిద శాఖల అధికారులు నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, రచయితలతో ముఖాముఖి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అనిశెట్టి సరిత, మాజీ కార్పొరేటర్ తోట వెంకన్న, నెక్కొండ కిషన్, కాంగ్రెస్ నాయకులు బిన్ని లక్ష్మణ్, బొమ్మతి విక్రమ్,రాజు, సృజన్, దయప్రసాద్, సాగర్, గ్రంథాలయ ఉద్యోగులు నిఖిల్, మల్లికార్జున్, సాయిప్రసాద్, రాజేష్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలి



ప్రజాపక్షం/లింగాల–ఘణపురం : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పౌష్టికాహారం పిల్లలకు అందించాలని, సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. మండలం లోని నెల్లుట్ల గ్రామంలోని గల అంగన్ వాడి సెంటర్ ను వారు సందర్శించి, భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. బాల కార్మిక నిర్మూలనకు నా యొక్క బాధ్యత తీసుకొని బాల బాలికలను పాఠశాలలో చదువుకునేందుకు నా వంతు బాధ్యత తీసుకుంటానని వారు తెలిపారు అంగన్ వాడి కేంద్రాలలో మౌలిక వసతులపై ఏమైనా అవసరం ఉంటే ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారితో అధికారులతో మాట్లాడి అభివృద్ధి చేసేందుకు నా వంతుగా సాయం చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, అంగన్ వాడి ఉపాధ్యాయురాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక సాధికారిత సాధించాలి



ప్రజాపక్షం/మంగపేట : మహిళలు సూక్ష్మ లఘు వ్యాపారాలు స్థాపించుకొని ఆర్థిక సాధికారిత సాధించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల పేద మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క నాయకత్వంలో పేద మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కటుకూరు శేషయ్య సడాలు కిరాణం మర్చంట్ యజమాని పురిటి నాగసడాలు అవిడి మంగ వేణి స్థానిక గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

సామూహిక నిధి విపత్సాయం బీమా డబ్బులు అందజేత

ప్రజాపక్షం / నర్సంపేట : నర్సంపేట మండలం కమ్మపెల్లి గ్రామంలో గల నేతాజి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు గంగిడి రాజిరెడ్డి అధ్యక్షతన సంఘ సభ్యుడు జన్ను శ్రీను భార్య సంధ్యకు దుగ్గొండి పురుషుల పొదుపు సమితి ఉపాధ్యక్షులు కందుల శ్రీనివాస్ చేతుల మీదుగా సామూహిక, అభయనిధి పథకాల విపత్సాయం అందజేశారు. అధ్యక్షుడు గంగిడి రాజిరెడ్డి మాట్లాడుతూ సంఘం సభ్యుడు ఇటీవల జన్ను శ్రీను మరణించగా సామూహిక నిధి పథకం భీమా రూ.70 వేలు, అభయానిధి పథకం భీమా రూ. 10 వేలు మొత్తం 80 వేలు రూపాయలను మృతుని భార్య సంధ్యకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పంజాల భాస్కర్, పాలకవర్గ సభ్యులు పెండ్యాల మల్లేశం, చిట్టోజు రాము, వల్గుబెల్లి మోహన్ రెడ్డి, మిట్టగడపల సాంబయ్య, ఓదెల రవి, మేర్గు రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ రాజేశ్వరి తండ్రి మృతి పట్ల ప్రణవ్ పరామర్శ



ప్రజాపక్షం, కమలాపూర్: కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామ సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వరి తండ్రి గువ్వాడి సారయ్య అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్ళి భౌతికకాయానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేంపల్లి సర్పంచ్ భీమ్‌పల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్, కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, పోడేటి భిక్షపతి, దేశరాజుపల్లి మాజీ ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పులిగిల్ల పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం



ప్రజాపక్షం /నడికూడ : మండలంలోని ఎంపీ యుపి ఎస్ పులిగిల్ల పాఠశాలలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక బాలసభతో పాటు విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు విద్యార్థులదే పాఠశాల పరిపాలన విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా వివిధ బాధ్యతలను స్వీకరించి ఎంతో ఉత్సాహంగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులుగా పగిడ రిషి,మండల విద్యాధికారిగా హనుమంతు, జిల్లా విద్యాధికారిగా అనిరుద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక బాలసభలో విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, వివిధ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇనుగాల పద్మ ఐలోని, వార్డు సభ్యులు ఎర్ర సృజన, బొల్లె నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పబ్బ సరిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి రిజ్వాన మేడం హాజరై విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థుల ప్రతిభను, స్వయం పరిపాలన దినోత్సవంలో వారి పాత్రలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉపాధ్యాయులు ఉమ, పద్మ, కవిత, ప్రదీప్, రాజేష్, రమేష్, కార్తీక్, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జస్టిస్ తిరుమలాదేవి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శనివారం రోజున సీనియర్ సిటిజన్స్ కమీషన్ చీఫ్ కమీషనర్ జస్టిస్ తిరుమలాదేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన తిరుమలాదేవికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయమును పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ మోహన్ కామేశ్వరన్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. వారి వెంట ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ పి సాంబశివరావు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కమటం వేణుగోపాల్ తదితరులున్నారు.

బోరుకు మరమ్మతులు చేయించిన మెరుగు అశోక్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలోని 34వ డివిజన్ శివనగర్ భూపేష్‌నగర్‌లో బోరు నుండి నీరు సరిగా రాక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కంటెస్టెడ్ కార్పొరేటర్ మెరుగు అశోక్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన స్పందించారు. ప్రయివేట్ బోరు వాహనాన్ని తెప్పించి మరమ్మత్తులు చేయించి నీటి సరఫరా మెరుగుపరిచారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజ్జురి అంజయ్య, ఎండి మస్తాన్, పిస్సిరెడ్డి ప్రశాంత్, పోకల రోషన్, స్థానిక పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : జఫర్‌గడ్ మండల కేంద్రంలో మాజీ వార్డ్ సభ్యులు కుక్కల ఎల్లయ్య అనారోగ్యంతో మరణించినందున వారి పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య గారు సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అనంతరం వారికి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారి తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్న బోయిన భిక్షపతి, మాజీ ఎంపీటీసీ జ్యోతి, రజిత యాకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సారంగపాణి, మంచాల అనిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు సురేష్ నాయక్, నాయకులు సత్యనారాయణ, ఉల్లి శివరాజ్, అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో మండలం ముందు వరసలో

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాను సారం జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముందు చూపు,ప్రత్యేక చొరవతో ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని దీనిలో భాగంగానే మంగపేట మండల కేంద్రం లోని ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి 6 కోట్ల 80 లక్షల రూపాయలు ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా మంజూరు కావడంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఇందులో భాగంగా నర్సాపూర్ బోర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కొరత లేకుండా చేయాలన్నదే మంత్రి సీతక్క లక్ష్యమని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే దృఢ సంకల్పంతో మంగపేట మండలానికి అన్ని శాఖల ద్వారా అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. మంగపేట మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య పందిరి మోహన్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మూగల చంటి,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు కబ్బాక లక్ష్మణ్,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిలుపాటి నరేశ్,మండల సోషల్ మీడియా ఇంచార్జీ భూక్యా కుమార్, గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడాల వెంకట రమణ,యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జోగా రామచంద్రం, బండపెల్లి నర్సయ్య కొప్పాక శేషు పాల్గొన్నారు.